అంది వైష్ణవాయన ఆమె పరస్పరం యఁప్రయత్నంగా చూపులు మార్చుకున్నారు ఊరికేనే! "అయితే మీది ద్రోహాధూనా?" అన్నాడు. వైష్ణవాయన భర్త "అవునండీ! ఇన్నాళ్ళూ వొంటరిగా వండుకునేవాణ్ణి. అక్కడ ఎన్నాళ్ళు? అని ఇప్పుడు తీసుకువెళుతున్నాను ఫామిలీని" అన్నాడు. వైష్ణవాయన "ఆలాగేనండీ! ఎప్పుడో ఒకప్పుడు బుద్ధిపుట్టక మానదు స్త్రీ దగ్గర ఉండాలని" అన్నాడు వేదసూత్రంగా.

ఉక్కుముక్కల షాహుకారు "వీళ్ళందరూ ఇంత స్వార్థపరులని తెలిస్తే రాత్రి వీరిలో ఏ వాకళ్ళ నెత్తిమీదనో ఉక్కుముక్కల కట్ట పడేసి లేవదీసి కూర్చోపెట్టి. నే తొంగుండి ఓ గుర్రు తియ్యకపొయ్యేవాణ్నా? యందరూ వీళ్ళు రెండో తరగతీ గాడీ ఎక్కవలసిన వాళ్ళేనట! ఖర్మం చాలక ఇంటర్ ఎక్కారట! వీళ్ళ మూలంగానే ఈ చోటు లేకపోవడం ఈ రైళ్ళల్లో" అని సణిగేడు.

ఇంకా మెయిలు వడుస్తూనే వుంది!

.... .... .... .... ....

# బిచ్చగత్తె తలవంచింది

"చెక్టేదు విలువులట! చీరేదు మూళ్ళంట!
చేట్టు చిగరించింది చీరమాటేంటి?"
అత్తిల్లు పుట్టిల్లు అవక్టెకామోను;
అక్కడే విలుచుంది చక్కన్ని వడుచు;
రొక్కించి అడిగింది; తప్పదాచీర!
ఆవరంతేమొ? ఆవేడుకేమొ?

చింతకిందాకదితె వంతగా పేని ;
చిగురుకొస్తుంటేను పొగసులా పేని ;
పదమువణికికి ఎదో ? అధమాధమాధమ !
విధిలేక ముస్తైత్తు, చీరంత పొద్దున్నె
చింతతిచ్చెనా ? చిగురంతపొద్దున్నె
చీరిచ్చెనా ? కొత్తకూకేసి పుం
పొ్కికిలేడాపేని !
ఆ కొంగులో సిగురు ఆకొంటుమేసేని !

కొత్తచీర మడతవిప్పి ఆవేళప్పుడు ఆ పేదరాలు, ఆ చెట్టుక్రింద కట్టడం వరుస చూచేవాడికి ప్రతీవాడికి తట్టితీరుతుంది ! నాకే కాదు ! అందులో ఏదో మాయ ఉంది యని. మాయ కాకపోతే మరో మర్మం తోచనేతోచదు చూపఱకు.

రాత్రిపూట ఏకాడ దాచింది యని అనుకోగలం యంత కొత్తచీర ? పెండెంలేదు, దండెంలేదు, పొణకలేదు, బోషాణం లేదు, పైని ఆకాశం, క్రింద భూమీ తప్పిస్తే ఆమెకు మరో ఆచ్ఛాదనం గాని, ఆధారంగాని లేదు.

లే లేతపొద్దింకా పొడువకముందే, నదిమీది జాలర్లు ఇంకా ఒడ్డు చేరకముందే, కాకులమధ్య పగలు ఏరాకిగా, ఘూకాలమధ్య రాత్రి రాకాసిగా, గడపే కఠినపు బ్రదుకాపెది. నుదుటిపట్టు చెమ్మటింకా మంచుబిందుల సమ్మిశ్రమైందోలేదో యడిగింది కామోసు,

"చెట్టేడు విలువులట ! చీరేడుమూళ్ళంట !
చెట్టు చిగిరించింది ! చీరమాటేంటి ?"

అని.

ఎవరా ముద్దు చెల్లించేవారు ? మనుష్యుల్లో మగవా

తీర్చేదా మరి ఏపేటా కొనిపెట్టవలసివస్తుందేమో ? ఏమో అంటే చెట్టు ఏపేటా చిగిరిస్తుంది. ఎవడో మహానుభావుడు, ఇంగితజ్ఞుడైనవాడు, ఆమె అడిగింది తడవుగా, పక్షిరూపం దాల్చి, యక్షిని జిత్తుపన్ని పడేసిపుంటాడు ఆమెమీద ఆ చీర, ఇఖ నిద్ర మేల్కొంచబోతుంది అనే తరుణంలో ! కాకపోతే జీవితంలో తటస్థపడే అనుకోని అదృష్టదేవత చర్య అయి యుండాలి !

చీర మూడువరహాలు ఖరీదుచేసే చీర. ఆమెవద్ద మూడు వరహాలుగాదుకదా మూడు చిల్లిగవ్వలుకూడా ఆ క్రితపు సాయంత్రమప్పటికిలేవు. రాత్రి అల్లా, చప్పని చవ్వకూడుతిని, మరణానంతర యాతన శరీరంలా నడిచింది కలలు కనబరచిన కంచెలుదాటి, కక్ష్యాంతరాలు గడచి, ఎత్తుగోడలుదూకి— ఇంతకూ అసలు శుద్ధాంతం చొరబడిందోలేదో ? వొళ్ళంతా, మిశ్రూపల్లం, గరపొడచి, తెలివిగన్నాది ! లోపల ! బయట ? ఫక్కున తెల్లారింది ! తలక్రింద తలగడాగా కాకుండా, తల పువ్వుకాకుండా మెత్తగా తగిలింది కొత్తచీర !

కుంకుంవన్నెకోక. ఒత్తిగిలేలో కళ్ళకొ్కపడింది చూపు చెంగుధాతుద్యోతకంగా !

నిలబడేలో నిలువునా చుట్టేసుకుపోయింది ; కుచ్చెళ్ళకు కుచ్చెళ్లు, గోచీకి గోచీ, పయటకు పయట, జారుకు జారు, అన్నీ తమంతటవే ఏర్పడిపోయినాయి ఇంద్రజాల మహేంద్ర జాలంలా ! ఎలవాగబోగనే !

మరి రవిక తొడిగితే ఆ చీరయొక్క అందం చెరిపేసి పారేస్తుందని అనుకుంది. లోలో ఆలోచించుకుంది తానడిగింది

మానవుణ్ణికాదు ; దైవాన్ని ;—దైవం ఏప్రకారంగా అవితే తరువుకు మురువుగొలిపేనన అమనిలో తొడిగేడో, అంత తొందరగా, అంత సుందరంగా, అంత విచోద్యంగా తానో కొత్త చీర కట్టుకోవాలవి ఆమె ఉబలాటపడింది. ఆమె ఉబలాటం తెల్లారేసరికి తీర్చాడు దైవం ! ఇది ఆమె నమ్మకం. దాన్ని పాఠకులు మాయే అంటారో, పూర్వజన్మసుకృతమే అంటారో, అపూర్వ సంఘటనమే అంటారో ?

వెంటనే కొత్తచీరతో చెట్టెక్కి, అది చింతచెట్టు, దాని చిగురు తన చెంగులోకి కోయసాగింది ఆ కోమలాంగి.

చింతచిగురట్టిందీ అంటే, చింతకు వంతపోవడమే కాకుండా, చూచే మనిషికూడా వంతపోతుంది. అంత దట్టంగా, అంత అపురూపంగా వట్టేస్తుంది ! విడివిడి ఆకు ఎంతో పరిమాణం గలదికాకపోయినా, విరళంగా సరళంగా ఒరసి బెరసి, అరసేవారికి అదే అంద, అదే ఆలయమని అనిపిస్తుంది. పైపలవ పల్లవించేలోపల వరింపబోలు పల్లవాధర ! ఈమె కూడా ఈశ్వర సాక్షాత్కారంగా ఎక్కడనుంచో వచ్చిపడింది, కుచ్చెళ్లోసుకుంటూ అన్నంత అచ్చెరువుగొల్పుతూ, ఐదు వతనపుటంచు హంగుమించులా మెరయిస్తూ, ఒకానొక పరికొత్తచీర.

ఆ చీరతో ఆమె నాడు అడుక్కోడానికి వెళ్ళడమా మానడమా అనే సంశయంలోపడింది. చూచేవాళ్ళందరూ ప్రతీ గడపముందు అడక్కమానరు—" ఆ చీరెవరెట్టేరే ?" అని. ఎదో జవాబు చెప్పితీరాలి—" తంవరే " అని. ఆ కారణంగా ప్రతీ మగాడితోను తగవు, ప్రతీ ఆడదానితోనూ నగవు ఏర్పడక

అయితే నాడుపవాస ముండిపోతుందా? అధమం పిడికెడు బియ్యమైనా అప్పోసొప్పో తెచ్చుకు పల్చగా గంజి కాచుకునైనా తాగాలి. లేకుంటే ప్రాణం బలవడడమెట్లా? ఇలా పరిపరి విధాలుగా ఆమె మనసు తల్లడిల్లిపోయింది.

అంతలో అన్నింటికంటె, తనకా చీర దయచేసింది మనిషా మంత్రమా? మనిషైతే కనబడకపోతాడా? అని ఒక అన్వేషణా తత్పరత వెంటవెంటనే ఆమె హృదయవీధిని ఉత్పన్నబుద్ధుల్ని మేలుకొల్పింది.

ఏ ఇంటికి వెడితే ఆ ఇంటనే ఆతిధ్యం, ఏ అంగడిలో పడితే ఆ అంగడిలోనే ఆదరణ!

"కులములో రంగు రంగులో కులము
ఏకమైపోనాయి ఆకెరటొన్నదక
అంగలో వారగు వారగులో అంగ
సహజమైపోనాయి మహిప్రజకువెనక!"

ఏజాతికాజాతి ఆడగాఁదోచి, ఏనీతికానీతి ప్రోదగాదట్టి సమస్తమైన భూలోకాన్ని మోహింపచేసింది ఆపె.

మరి ఏడాది ఎంతలో తిరిగిరాదు కనుక? వచ్చింది మళ్ళీ వసంతం. వియచ్చరలా ఆ విచ్చుకత్తె తిరిగి ఆ వృక్ష చ్ఛాయకు చేరుకుంది.

ఆదాకా మోడువారివున్న చెట్టు తెల్వారులో చిగురుపట్టి, చిన్ననాటి స్నేహాన్ని ఆమె నుదుటిమీద చెమర్చింది, కాని ఆమె హృదయంలో వెనుకటిలాంటికోరి కేరికెత్తిందిలేదు. ఆమె తిరిగి కొత్తకోక కట్టిందిలేదు. విరుడు వరప్రసాదంగా ఆమెకు లభించిన నూతన వసనం మరి ఆమె కుపలభ్యంకాలేదు.

" ఓ వృక్షమా ! నన్నెంత అవమానపరచుచున్నావు నీ చిగురుచేత " అని వాపోయింది ఆ వామాక్షి. వృక్షంమాత్రం ఏమని ఓదార్పగలదు ?

" ఓ మత్తకాశినీ ! నీవుకూడా నావలెనే ఒకచో నాకస మునూ భూమినీ నమ్మి క్రొమ్మింపులో మెరసేదానవుగాక పర దేశాటనమొనరుస్తూ నీదేశాటనలో నీమానమును అభిమానమును గోల్పోతివి ?"

విచ్చకత్తె తలవంచింది.

" చెట్టెక్కి చిగురు కోయంగతగను,
చెట్టుపీడలమర్చు ప్రాయముకుతగను. "

తొలియేట కోరుకొన్నవరం మలియేట కోరడానికి ఆమె కెందుచే నమస్కరించలేదనేది ప్రకృతికి నాటికీ నేటికీ విడని సమస్య అయివుంది !

.... .... .... .... ....

నర్పు గిర్పు చూడ్డంలేదు, ఆయా గీయా అడ్డంలేదు—

## కాకికి కంపార్టుమెంటల్ వైద్యం

కన్నా ? వన్నా ? కాకికి డాక్టరు ఊదదీసింది ?

" పడియుండదె హాయసంబు పదినూరేండ్లున్ !" అనో—
" మనియుండదె వాయసంబు మరినూరేండ్లున్ !" అనో—
పద్యపాదం బాగా జ్ఞాపకం రావడంలేదు ; కాని కాకిని గురించి మాత్రం ప్రసిద్ధ సిద్ధాంతం ఏమిటంటే, అది చాలాకాలం జీవించే పక్షి అనీ, ఏకాక్షి అనీ.